ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 17, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

## నేడు గంభీరావుపేట మండలంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన



గంభీరావుపేట జూలై 16 (ప్రజా జ్యోతి); కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం రోజున గంభీరావుపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పొన్నాల పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభో త్సవంలో పాల్గొంటారని, బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



కరీంనగర్ బ్యూరో,జూలై 16 (ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థి తుల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఆయన గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి తాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు అందేలా అన్ని ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన

## శ్వాస, ధ్యాస కరీంనగర్

- గల్లీగల్లీలో సీసీ రోడ్లు నిర్మిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- రూ.60 లక్షలు, రూ.49 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కరీంనగర్ బ్యూరో,జూలై 16 (ప్రజాజ్యోతి ) తన ధ్యాస, శ్వాస అంతా కరీంనగర్‌పైనే ఉందని, కేంద్రం నుంచి భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని తెలిపారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి 36వ డివిజన్ మారుతీనగర్‌లోని నైస్ ఇండియా బిల్డింగ్ సమీపంలో రూ.60 లక్షల (యూఐడీఎఫ్ రూ.50 లక్షలు, జనరల్ ఫండ్ రూ.10 లక్షలు) వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 27వ డివిజన్ శివాజీనగర్‌లో కరీంనగర్ డెయిరీ సమీపంలో రూ.49 లక్షల వ్యయంతో

## రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా భూముల సర్వే
-.రైతులు రీ-సర్వే సమయంలో అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందించాలి



## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం భవనాల పరిశీలన

-అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి జూలై -16 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం జిల్లాలోని పలు భవనాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ను సద్వినియోగం చేసుకోండి

**– సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ**

**–కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు**



**గంభీరావుపేట జూలై 16 (ప్రజా జ్యోతి);** అన్నీ ప్రైవేట్,ప్రభుత్వ హాస్పిటల్స్ లలో పెంచిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు అన్నారు, గురువారం గంభీరావుపేట మండలం శ్రీగాధ,రాజుపేట గ్రామాలలో నలుగురు లబ్ధిదారులు లత,శిరీష,ప్రకాష్,సుష్మ,లకు మంజూరైన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు మొత్తం రూ రెండు లక్షల ఇరవై నాలుగు వేల అయిదు వందల రూపాయలను కాంగ్రేస్ నాయకుల తో కలిసి పర్శ హన్మాండ్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని మహిళలను వ్యాపారం లోకీ తీసుకువచ్చి ప్రోత్సహించి కోటీశ్వరులను చేస్తున్నారని అన్నారు,నవంబర్ నుండి కొత్త గా ఇందిరమ్మ ఇన్స్యూరెన్సు పథకం ప్రవేశపెడుతున్నారని దినితో భూమి లేని రైతులకు కూడా 5 లక్షల బీమా అందుతున్నదన్నారు,మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్,పర్శ శ్రీనివాస్,అల్లే రాజం,దిడ్డి నవీన్,పెద్ది లక్ష్మణ్,అల్లే రాజయ్య,దిడ్డి కిష్టయ్య,గౌరినేని భగవంత రావు,శ్రావణ్ రావు,నర్సింలు,బండి సత్యం,తొండ్ల నర్సింలు,స్వామి,శేఖర్,రమేష్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం రోడ్డుపై బైఠాయించిన నిజామాబాద్ కనగర్తి గ్రామల రైతులు

**– నాణ్యమైన విద్యుత్ అందించాలని అన్నదాతల ఆందోళన**



**కొనరావుపేట, జూలై.16(ప్రజాజ్యోతి)**వ్యవసాయానికి కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో కనగర్తి నిజామాబాద్ గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి నాట్ల సమయంలో కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ కనగర్తి నిజమాబాద్ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.వరి నాట్ల సమయం లో కరెంటు జాడ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించారు. రైతుల ఆకస్మిక ధర్నాతో కిలోమీటర్ వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయి, రవాణా వ్యవస్థ స్తంభించింది. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తున్న పంటలు కళ్లముందే కరవుబారిన పడుతుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతులు నిప్పులు చెరిగారు...విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి, సమయపాలన లేని విద్యుత్ సరఫరా తీరుపై అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో నాణ్యమైన విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన కనీస బాధ్యతను అధికారులు విస్మరించారని మండిపడ్డారు..ఒకవైపు కరెంటు కష్టాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, మరోవైపు మార్కెట్‌లో సకాలంలో మందు బస్తాలు ఎరువులు దొరకడం లేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెరిగి, అవసరమైన సరుకులు దొరకక తాము తీవ్రంగా నష్టపోతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి నమ్మకమైన హామీ ఇచ్చేంత వరకు తాము రోడ్డుపై నుంచి కదిలేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. అన్నదాతల న్యాయమైన డిమాండ్లను ఆలకించి, తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కోరా లో విద్యార్థి మండలి ఎన్నికలు విజయవంతం



**కరీంనగర్ టౌన్, జులై 16( ప్రజాజ్యోతి )** నగరంలో ని కోరా ఉన్నత పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థి మండలి ఎన్నికలు గురువారం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. “ప్రతి ఓటు విలువైనది... ప్రతి స్వరం ముఖ్యమైనది” అనే సందేశంతో నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల్లో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, సంతోష్ రెడ్డి పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్వచ్ఛ భారత్ కెప్టెన్, డిసిప్లిన్ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్ తదితర పదవుల కోసం ఎన్నికలు నిర్వహించగా, విద్యార్థులు బాధ్యతాయుతంగా ఓటు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను ఎన్నికల్లో పాల్గొనేలా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినంద నలు తెలిపింది. అనంతరం ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు తమకు అవకాశం కల్పించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# కుటుంబంతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా తండ్రిని బలిగొన్న రోడ్డు ప్రమాదం

**– ఆస్పత్రిపాలైన చిన్నారి**

**– రామచంద్రపూర్ గ్రామంలో తీవ్ర విషాదం**



**సైదాపూర్, జూలై 16: (ప్రజా జ్యోతి)** సైదాపూర్ మండలంలోని రామచంద్రపూర్ గ్రామానికి చెందిన కొయ్యడ మధు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ విషాదకర ఘటన మంగళవారం రాత్రి చోటుచేస ుకుంది. మంగళవారం రాత్రి సుమారు 9:05 గంటల సమ ుయంలో, కొయ్యడ మధు తన భార్య, ఆరు సంవత్సరాల కుమార్తెతో కలిసి ద్విచక్ర వాహనంపై హుజురాబాద్ వైపు వెళ్తున్నారు. అదే సమయంలో ఎలాబోతారం గ్రామ పరిధిలోని చింతలపల్లి సమీపంలోకి రాగానే, హుజురాబాద్ నుండి సైదాపూర్ వైపు వేగంగా వస్తున్న ట్రాలీ ఆటో వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కొయ్యడ మధు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మధు కుమార్తెకు తీవ్ర గాయాలు కావడంతో, మెరుగైన వైద్యం కోసం ఆమెను హుటాహుటిన వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధు భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సైదాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైదాపూర్ ఎస్సై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ



**కరీంనగర్ టౌన్, జులై 16( ప్రజాజ్యోతి )** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మత్స శ్రీముఖి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న దని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో “సిప్ అబాకస్ “సంస్థ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 3200 మంది విద్యార్థులు పాల్గొనగా పారమిత ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న మత్స శ్రీ ముఖి అత్యుత్తమ ప్రతిభ కనబరచి 11 దశలలో ( లెవల్ లో ) అసాధారణ నైపుణ్యంతో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరచిన శ్రీముఖిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

## నీటిని విడుదల చేయాలని రైతుల ధర్నా



ఇల్లంతకుంట జూలై 16(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ మానవాడ గ్రామంలలో నీమధ్యమానేర్ నుండి నీటిని విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ గురువారం రోజు రైతులు పొత్తూర్ బ్రిడ్జి పైనా రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కన్నెపల్లి పంపు హౌస్ లు ఆన్ చేసే అవకాశం ఉన్న కూడా నీటిని తరలించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది అని వెంటనే ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని అన్నారు, ప్రభుత్వం నీటి విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం అన్నారు,రైతుల ధర్నా కు మద్దతు గా మాజీ జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు బిఆర్ఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. రాస్తారోకోతో కొంత సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనను విరమింప చేశారు

## ఫసల్ బీమా అమలు చేయాలని భాజపా నాయకుల పాదయాత్ర

సంవత్సరానికి 15000 రూపాయల రైతు భరోసాను అమలు చేయాలని భాజపా నాయకుల పాదయాత్ర



ఇల్లంతకుంట జూలై 16(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల బి జే పి శాఖ ఆధ్వర్యంలో రేపాక గ్రామం నరసింహస్వామి దేవాలయం నుండి ఇల్లంతకుంట మండల తాసిల్దారు కార్యాలయం వరకు ఫసల్ భీమా యోజన అమలు చేయాలని పాదయాత్ర నిర్వహించారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన ఫసల్ బీమా యోజనను గత ప్రభుత్వమైన బి.ఆర్.ఎస్ ప్రస్తుతం,అధికారంలో ఉన్న కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు కూడా అమలు చేయడంలో విఫలమయ్యాయి అని అన్నారు. ఫసల్ బీమా పథకం అమలు చేయకపోవడం వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని , అదేవిధంగా అనేకమంది రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారు అని అన్నారు. అతివృష్టి,అనావృష్టి, అగ్ని ప్రమాదాలు, గాలి వానలు, రాళ్ల వానల వల్ల నష్టపోతున్నరైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆనాడే ఫసల్ బీమా యోజనను అమలు చేసింది. కానీ తెలంగాణలో ఉన్న ప్రభుతాలు రైతులను పట్టించుకోకుండా రైతులను గాలికి వదిలేయడం వల్ల రైతులకు నష్టం జరిగింది. కాబట్టి తక్షణమే ఫసల్ బీమా యోజన ను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 15 వేల రైతు భరోసాను అమలు చేయాలని, కౌలు రైతులకు 12 వేల రూపాయల హామీని వెంటనే అమలు చేయాలని భాజపా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# టీటీపీ రక్తవ్యాధికి సకాలంలో చికిత్సతోనే ప్రాణరక్షణ

– యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కరణం అశోక్ కుమార్



కరీంనగర్ టౌన్ జులై 16(ప్రజాజ్యోతి) తగ్గని జ్వరం, వేగంగా పడిపోయే ప్లేట్‌లెట్లను సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్‌గా భావించి నిర్లక్ష్యం చేయవద్దని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ హెమటో ఆంకాలజీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ (బీఎంటీ) ఫిజీషియన్ డాక్టర్ కరణం అశోక్ కుమార్ సూచించారు. థ్రోంబోటిక్ థ్రోంబోసైటోపెనిక్ పర్పురా (టీటీపీ) లాంటి ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తించి, వెంటనే థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ (టీపీఈ) చికిత్స అందిస్తేనే రోగుల ప్రాణాలు కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు. గురువారం నగరంలోని యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?టీటీపీతో తీవ్ర అస్వస్థతకు గురైన 15 ఏళ్ల బాలికకు యశోద హాస్పిటల్స్‌లో విజయవంతంగా చికిత్స అందించినట్లు ఆయన వెల్లడించారు. వేరే ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొందినా పరిస్థితి విషమించడంతో బాలికను ఇక్కడికి తరలించారన్నారు. ప్రత్యేక పరీక్షలు చేసిన వైద్య బృందం ఆమెకు టీటీపీ ఉన్నట్లు నిర్ధారించిందని చెప్పారు. బాలికను అత్యవసరంగా ఐసీయూలో చేర్చి ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా (ఎఫ్ఎఫ్‌పీ), వెంటిలేటర్ సపోర్ట్‌తో పాటు థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ చికిత్స అందించామని వివరించారు. కేవలం రెండు ప్లాస్మా ఎక్స్చేంజ్ సెషన్లతోనే ఆమె కోలుకుందని, ప్లేట్‌లెట్లు సాధారణ స్థాయికి చేరడంతో డిశ్చార్జ్ చేశామని వెల్లడించారు. ?అత్యాధునిక ఐసీయూ, హెమటాలజీ, బీఎంటీ విభాగాల సమన్వయంతో ఇలాంటి క్లిష్టమైన కేసులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. బీ–బ్లాక్ ఐదో అంతస్తులోని అత్యాధునిక బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో రక్త సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ సమస్యలకు 24 గంటల పాటు నిపుణుల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం బాలిక తండ్రి లక్ష్మణ్ మాట్లాడుతూ హాస్టల్ నుండి ఇంటికి వచ్చిన తమ పాప స్పృహ గురి కావడంతో జగిత్యాల్ కరీంనగర్ హాస్పిటల్ లో చూపించిన ఫలితం లేకపోవడంతో యశోద హాస్పిటల్ తరలించామని అక్కడ మెరుగైన వైద్యం అందించి తమ పాపను బతికించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, సీనియర్ ఎక్సక్యూటివ్ పొన్నాల రాజు పాల్గొన్నారు.

# తీగలగుట్టపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ల ఎదుట సీపీఐ ఆందోళన



కరీంనగర్ కలెక్టరేట్, జూలై 16 (ప్రజాజ్యోతి) తీగలగుట్టపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. ఇళ్లను పేదలతో కలిసి ఆక్రమించేందుకు సీపీఐ నేతలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని వారిని అదుపులోకి తీసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించిందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ ఇళ్లను పేదలకు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. తీగలగుట్టపల్లిలో నిర్మించిన ఇండిపెండెంట్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏళ్లుగా ఖాళీగా ఉండిపోవడంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయని ఆరోపించారు. ఇళ్లలో మద్యం సీసాలు, పేకాట కార్డులు కనిపిస్తున్నాయని, కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఇళ్లను నిరుపయోగంగా వదిలేయడం దురదృష్టకరమన్నారు. అలాగే చింతకుంటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా ఇప్పటివరకు అర్హులకు పంపిణీ చేయలేదని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీగలగుట్టపల్లి, చింతకుంటలో నిర్మించిన అన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే అర్హులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ఇళ్ల ఆక్రమణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, శాఖ కార్యదర్శులు చెంచల మురళి, కసిబోజుల సంతోష్ చారి, కాల్వ శ్రీనివాస్ యాదవ్, అల్లేపు రాజు, ఓర్సు కొమురయ్య, నాయకులు మ్యాకల రమ్య, బీర్ల స్వాతి, రజిత, రమ, లక్ష్మీ, మల్లిక, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని డా:వికాస్ రావు

కోనరావుపేట, జూలై.16(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పోకల మధుకర్, ఇటీవలే మృతి చెందగా అలాగే నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన తోట స్వప్న,వారి కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అతని వెంట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, జిల్లాకౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం,మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి వేల్పుల తిరుపతి,చీకటి మధు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోత్కుమోహన్, జిన్న అనిల్, బర్కాం రమేష్, కృష్ణస్వామి, కిట్టు, కదాల



వికాస్ మైలారం వెంకటేష్, ఆకుల నాగరాజు, దుర్గం తిరుపతి, దిలీప్, బూత్ అధ్యక్షులు సురభి సురేష్ ,కిషన్ ,నాగరాజు, తిరుపతి ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# భార్య జ్ఞాపకార్థం ఆదర్శ సేవ..

## – 70 మందికి ఉచిత నేత్ర పరీక్షలు, 30 మందికి ఉచిత శస్త్రచికిత్సలు

రామగిరి, జూలై 16 (ప్రజాజ్యోతి): ప్రియమైన వారి జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమాలతో చిరస్థాయిగా నిలపాలనే సంకల్పంతో నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్లపల్లి రాయమల్లు తన సతీమణి కీర్తిశేషులు గొల్లపల్లి రమాదేవి జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. రామగిరి మండలం నాగేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో, రాయమల్లు కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించారు. శిబిరంలో మొత్తం 70 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 30 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత రవాణా సౌకర్యంతో తరలించారు. వారికి శస్త్రచికిత్సలతో పాటు భోజనం, మందులు, లెన్స్‌లు తదితర వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు




నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రియమైన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం వారికి అందించే గొప్ప నివాళి అని పేర్కొంటూ, శ్రీ గొల్లపల్లి రాయమల్లు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. గ్రామ ప్రజలు కూడా రాయమల్లు కుటుంబ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పీటీసీ ఎల్లా రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య, సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, ఉపసర్పంచ్ యసం సతీష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ రిలీఫ్ చెక్ పంపిన చేసిన పిట్టల శ్రీకాంత్



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూలై 16 (ప్రజాజ్యోతి) సిరిసిల్ల పట్టణం 38 వార్డ్ ఇంచార్జి పిట్టల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం సి ఎం ఆర్ ఎ ఫ్ చెక్కు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడికి ఏదైనా అనారోగ్యం పాలైతే ఉన్నది ఊడ్చి పెట్టాల్సిన రోజులు ఇవి, వారికి ఆ కష్టకాలంలో నేనున్నాను అంటూ ప్రభుత్వం కొంత సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో అందిస్తుందన్నారు సిరిసిల్ల పట్టణంలోని అశోక్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ 38వ వార్డ్ ఇంచార్జ్ పిట్టల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పద్మ నగర్ చెందిన కొండా అఖిల తండ్రి లస్మయ్య లకు 42500/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేయడం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరకాల దుర్గా ప్రసాద్ గౌడ్ బైరీ బాను మరియు బోడ సాయికృష్ణ ,బోడ మధుకర్,ఆదిత్య,పొన్నం శ్రీనివాస్ , లాగిశెట్టి రాములు తదితరులు పాల్గొనడం జరిగింది

# నీటిని వృధా చేయకుండా వ్యవసాయం చేయండి

## – ఏడిఏ ప్రియదర్శిని...

## – షా నగర్ గ్రామంలో ఆరుతడి పంటలపై అవగాహన



రామడుగు,జూలై 16 (ప్రజా జ్యోతి) ఇప్పుడున్న పరిస్థితులలో నీటిని వృధా చేయకుండా పొదుపు చేసుకుంటూ వ్యవసాయం చేయాలని ఏ డి ఏ ప్రియదర్శిని రైతులను సూచించారు. గురువారం రామడుగు మండలంలోని షా నగర్ గ్రామంలో వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు గ్రామపంచాయతీలో సర్పంచ్ గునుకొండ శైలజ అశోక్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెప్పానండి డివిజన్ వ్యవసాయ అధికారిని బ్రదర్స్ ని మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని ఎలినో ప్రభావం వలన సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని కనుక రైతులు తక్కువ కాలపరిమితి గల నీటి ఇద్దడిని తట్టుకునే పంటలైన కందులు, పెసలు, మినుములు ,రాగులు, సజ్జలు ,నువ్వులు లాంటి ధాన్యపు గింజలను పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, మండల వ్యవసాయ అధికారిని ప్రభావతి, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, రైతులు పాల్గొన్నారు.

# మోహన్ రావు పేటలో డ్రైడే నిర్వహణ



(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జూలై 16) గురువారం రోజున డ్రై డే సందర్భంగా మోహన్ రావుపేట్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ సరికెళ్ల లతికా నరేష్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పొడిగా ఉంచాలని పిల్ల చుట్టూ ఎక్కడ నీరు నిలువ లేకుండా చూడాలని దోమల వ్యాప్తిని నివారించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానా వెంకటేష్,గ్రామ కార్యదర్శి నర్సారెడ్డి, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దంపల్లిలో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

జమ్మికుంట, జూలై 16 (ప్రజాజ్యోతి): జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో, ఆదిత్య--అమృత మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ--కుమార్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన7 జీవనం సాధ్యమవుతుందని అన్నారు. వ్యాధులు రాకముందే నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో సుమారు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, రూ. 55 వేల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి వచ్చిన నిపుణులైన వైద్యులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోవడం, తెల్లబియ్యం, రవ్వ, మైదా, చక్కెర వంటి ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అధిక కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల ఊబకాయం పెరిగి మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ బాలవికాస పరిధిలోని 180




గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దాతల సహకారంతో దాదాపు రూ. 2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా, ఉపసర్పంచ్ దొడ్డే నాగరాజు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆదిత్య--అమృత ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది, బాలవికాస ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



కొడిమ్యాల, జూలై 16,(ప్రజాజ్యోతి): మండలం పూడూర్ గ్రామానికి చెందిన కనుకవ్వ అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ కడారి మల్లేశం వార్డు సభ్యులతో కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందించారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈవో చైతన్య జైనీ



కరీంనగర్ బ్యూరో, జులై 16 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య జైనీ గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలుసమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి డీఈవోగా విధులు నిర్వహించిన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి వెయ్యి ఆర్థిక సహాయం

– బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్



కాల్వ శ్రీరాంపూర్ జూలై 16 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పిల్లలమర్రి సదానందం. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్. పలువురు నాయకులతో కలిసి .గురువారం రోజున మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వెలబుచ్చారు .ఆర్థిక సహాయంగా వెయ్యి రూపాయలను అందజేశారు. ఈయన వెంట. పూరెల్ల దిలీప్ పిల్లలమర్రి రాములు. దాసరి కృష్ణ. తదితరులు ఉన్నారు.

## నాంపల్లివద్దఘోరరోడ్డుప్రమాదము, ఇద్దరుయువకులకు తీవ్రగాయాలు



వేములవాడ,జులై.16:ప్రజాజ్యోతి. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళ్తున్న ఇద్దరు యువకులను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం భవనాల పరిశీలన

**–అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి జూలై -16 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం జిల్లాలోని పలు భవనాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కింద అల్పాహారం, పాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలు సిద్ధం చేసేందుకు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లోని పలు భవనాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్ కే ఎం సీ ఎఫ్) బాధ్యులు గురువారం పరిశీలించారు. పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లోయువకుడుఆత్మహత్య,సి.ఐ.వీరప్రసాద్

వేములవాడ,జులై,16:ప్రజాజ్యోతి. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్‌లో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, సాయి నగర్‌కు చెందిన బాలసాని హేమంత్ (24) గత నాలుగు సంవత్సరాలుగా ఆస్తమా మరియు ఛాతీ నొప్పితో బాధపడుతున్నాడు. అనారోగ్య సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన హేమంత్, 15-07-2026 రాత్రి సుమారు 9.20 గంటల సమయంలో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి 18 రోజుల క్రితం కొడుకు కూడా జన్మించినాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి బాలసాని మల్లేశం గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 16-07-2026 వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి లేదా జీవితంపై నిరాశ కలిగిన వారు ఒంటరిగా బాధపడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా వైద్య నిపుణులను సంప్రదించాలని, సమయానికి సహాయం తీసుకోవడం ద్వారా ఇలాంటి విషాద సంఘటనలను నివారించవచ్చని సూచించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, జులై 16( ప్రజాజ్యోతి ) కరీంనగర్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పూరీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రాదేవిని దర్శించుకుని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు ప్రవీణ్ రావు, బండ రమణ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రథయాత్రలో పాల్గొన్న భక్తులతో కలిసి రథాన్ని లాగి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇస్కాన్ ప్రతినిధులు కార్యక్రమానికి హాజరైన అతిథులను సత్కరించగా, పెద్ద సంఖ్యలో భక్తులు రథయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# 8,ఎం.వి.ఏ, ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ప్రభుత్వవిప్



వేములవాడ,జులై,16:ప్రజాజ్యోతి.రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని సబ్‌స్టేషన్ లో దాదాపు కోటి రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన8ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ను రైతులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గతంలో 5ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ఉండేదని దానివల్ల రైతులకు లో వోల్టేజ్ సమస్య ఏర్పడిందని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడి 8ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ తీసుకురావడం జరిగిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడవ 8ఎంవిఏ ట్రాన్స్ పార్మార్స్ రుద్రంగిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత బిఆరెస్ ప్రభుత్వం సబ్‌స్టేషన్లను మరమ్మతులు చేయకుండా పడవుపెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సబ్‌స్టేషన్లకు మహర్దశ వచ్చిందని అలాగే రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా వేములవాడ నియోజకవర్గానికి నూతన సబ్‌స్టేషన్ల కు మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతుల వ్యవసాయానికి కరెంట్ ప్రాబ్లమ్ ఉందని తెలుస్తే చాలు వెంటనే అధికార యంత్రాంగం అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరించి కరెంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రైతులకు తెలుసని కొందరు పనిగట్టుకొని కరెంట్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రైతుల వ్యవసాయానికి సంబంధించిన అన్ని సౌ కార్యాలు కల్పిస్తున్నామని ఇది రైతు ప్రభుత్వామని అన్నారు

# టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ బాధ్యతలపై సంబరాలు

–మహిళలు అభివృద్ధి చెందాలంటే కవితక్క ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు–

– టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ మజీద్....





సిరిసిల్ల టౌన్ జూలై 16(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు మజీద్ కు టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత అప్పగించడంతో గురువారం రాత్రి జిల్లాలోని పలు మండలాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, టిఆర్ఎస్ జెండా సమీపంలో బాణాసంచా పేల్చి, తమ నాయకుడు మజీద్ కు పూలదండలు, శాలువాలతో సన్మానించి, మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మజీద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 23 శాసనసభ నియోజకవర్గాలలో కవితక్క బుధవారం రాత్రి టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిలను నియమించడం జరిగిందన్నారు. ఇందులో 50% బీసీలకు కేటాయించడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ, అగ్ర కులాల వారికి మరో 50% కేటాయించి కవితక్క ప్రవేశపెట్టిన పాంచ జన్యం లోని సామాజిక న్యాయాన్ని అమలు చేశారన్నారు. మా పార్టీ చీఫ్ కవితక్క దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని ప్రజలందరూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం అనే ఐదు పథకాలతో పార్టీని ప్రకటించడం జరిగిందన్నారు. మహిళా బిల్లు కోసం కవితక్క ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో మహిళల కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన ఆడబిడ్డ కవితక్క మహిళల కోసం జాగృతి సంస్థను ఏర్పాటు చేసి మన సాంస్కృతిక పండుగైన బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగిందన్నారు. మహిళా ముఖ్యమంత్రిగా కవితక్కను చూడాలని రాష్ట్రంలోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువత కోరుకోవడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి సిరిసిల్ల నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి తమ నాయకులు, కార్యకర్తలు ముందుకు వస్తున్నారని జిల్లాలోని ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, వాటిలో చేరాలని మజీద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నాయకులు కదిరే భాస్కర్ గౌడ్, సయ్యద్ జావిద్, మార్వాడి దేవరాజు, రాకేష్, శ్రీహరి, భూపతి, లాల్ మహ్మద్, సతీష్ రావు, బాబు, దేవరాజు, వేములవాడ నియోజకవర్గ నాయకులు తోట కనకయ్య, నవీన్, లక్ష్మణ్, బిక్షపతి, రమేష్, మదన్ లాల్, రఘుపతి, ప్రవీణ్, లింగం, గంగారాం, శైలజ, సంధ్య, రేణుక, లాస్య, పద్మలతో పాటు 150మంది సంబరాలలో పాల్గొన్నారు.

# శ్వాస, ధ్యాస కరీంనగర్

– గల్లీగల్లీలో సీసీ రోడ్లు నిర్మిస్తాం

– కేంద్ర మంత్రి బండి సంజయ్

– రూ.60 లక్షలు, రూ.49 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కరీంనగర్ బ్యూరో,జూలై 16 (ప్రజాజ్యోతి ) తన ధ్యాస, శ్వాస అంతా కరీంనగర్ పైనే ఉందని, కేంద్రం నుంచి భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని తెలిపారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి 36వ డివిజన్ మారుతీనగర్‌లోని నైన్ ఇండియా బిల్డింగ్ సమీపంలో రూ.60 లక్షల (యూఐడీఎఫ్ రూ.50 లక్షలు, జనరల్ ఫండ్ రూ.10 లక్షలు) వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 27వ డివిజన్ శివాజీనగర్‌లో కరీంనగర్ డెయిరీ సమీపంలో రూ.49 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లి అభినందనలు తెలియజేసి, సెల్ఫీలు దిగారు. అనంతరం ఆయన స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తోందన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్-1, అమృత్-2, అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్, తాజాగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద భారీ నిధులు తీసుకొచ్చామని చెప్పారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మంజూరైన రూ.840 కోట్లతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని తెలిపారు. ఈ నిధులతో మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు శివారు ప్రాంతాల గల్లీగల్లీలో సీసీ రోడ్లు నిర్మిస్తామని వెల్లడించారు. తెలంగాణలోనే కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద సుమారు రూ.900 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, అమృత్-1, 2 పథకాల కింద రూ.279 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లతో గల్లీల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులు చేపట్టామని చెప్పారు. తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం రూ.156 కోట్లు మంజూరు చేసిందని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తన ఏడేళ్ల ఎంపీ పదవీకాలంలో కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.22 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చినట్లు బండి సంజయ్ తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి 12-బి హోదా, లా కళాశాల మంజూరు, ఎస్సార్ఆర్ కళాశాలకు అటానమస్ హోదా, అథ్లెటిక్స్ ట్రాక్, జమ్మికుంట స్టేడియం నిర్మాణానికి నిధులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీఎస్ఆర్ నిధులతో ఆధునిక పరికరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు గతంలో 20 వేల సైకిళ్లు పంపిణీ చేశామని, ఈ ఏడాది కూడా మరో 20 వేల సైకిళ్లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో గుండెపోటుతో గీతా కార్మికుడు మృతి



ఎల్లారెడ్డిపేట జూలై 16 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పుల్లయ్య గారి నారాయణ గౌడ్ 65 సంవత్సరాలు సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు భార్య శోభ ,రాజేష్, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నారు. పలువురు సంతాపం వ్యక్తం చేశారు

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు..

– ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్..

ముత్తారం జూలై .16 (ప్రజా జ్యోతి) అందరికీ విద్యను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సర్కారు పాఠశాలలను బలోపేతం చేస్తుందని సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని ముత్తారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు మండలంలోని హరిపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ సర్కారు బడుల బలోపేతం పై తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని అన్నారు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అల్పాహారం మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక పథకాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందివ్వడం జరుగుతుందని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఉప సర్పంచ్ కూస తిరుపతి పాఠశాల ఉపాధ్యాయురాలు సమత వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి అడ్డూరి మోహన్ బండారి రవీందర్ ఏగుర్ల జ్యోతి రాజు యార సునిత రాజిరెడ్డి గ్రామ కార్యదర్శి సతీష్ గౌడ్ పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు

# చాయ్ పై చర్చ

కొనరావుపేట, జూలై.16(ప్రజాజ్యోతి) కొనరావు పేట మండలం నిమ్మపెల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, చాయ్ పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు, పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి బిజెపి కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులతో కలిసి చాయ్ తాగుతూ పలు సామాజిక అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కొనరావు పేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి వేల్పుల తిరుపతి, చీకటి మధు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోతుకు మోహన్, జిన్న అనిల్, బర్కాం రమేష్, కృష్ణ స్వామి, కిట్టు, కదాల వికాస్, మైలారం వెంకటేష్, ఆకుల నాగరాజు, తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్మినో ప్రభావంతో ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి

**- ఏవో. జే అనుష**



**ముత్తారం జులై,16 )ప్రజా జ్యోతి)**మండలంలోని ముత్తారం ,ధర్యాపూర్, హరిపురం, గ్రామపంచాయతీలలో ఎల్లినో ప్రభావం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు, పంట మార్పిడి ,ఆరుతడి పంటల గురించి అవగాహన కల్పించారు. ఎల్మినో ప్రభావం వలన జులై ఆగస్టు నెలలలో వర్షాలు బలహీనంగా లేదా ఆ సమానంగా పడే అవకాశం ఉందని అన్నారు. గత సంవత్సరం జూలై నాటి కంటే ఈరోజు వరకు 1. 5 మీటర్లు వరకు భూగర్భ జలాలు తగ్గిపోవడం జరిగిందని అన్నారు వర్షాలు లేకపోవడం వలన చెరువులు కుంటలలో 50% వరకు మాత్రమే నీరు ఉందని అన్నారు . ఈ పరిస్థితిలో రైతు నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని స్వల్పకాలిక వరి రకాలు ఆరతడి పంటలు కందులు,పెసలు, మినుములు ,నువ్వులు, జొన్న ,సజ్జలు వంటి పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లులు సుధాటి రవీందర్రావు రాపల్లి రాజయ్య మెంగాని సమత తిరుపతి ఆయా గ్రామాల వార్డు సభ్యులు,ూజుజు నితీశ్, పంచాయతీ సెక్రటరీలం వ్యవసాయ విస్తరణ అధికారి కే .మనీషా , బి. శశిధర్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు

## కోలనూర్ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 16 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై. పవిత్ర ఆధ్వర్యంలో గురువారం కోలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సంజనీష్ కుమార్, డాక్టర్ లక్ష్మీ భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ సేవలు, మందుల నిల్వలు, టీకా కార్యక్రమం, ప్రయోగశాల సేవలు, రికార్డులు, పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణపై అప్రమత్తంగా ఉండాలని, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# పత్తిపాకలో రూ.పది లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం



**ధర్మారం,జూలై16(ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్ల నిర్మాణ పనులను గురువారం గ్రామంలోని 1వ,3వ వార్డుల్లో వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో గ్రామానికి రూ. 10 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని,వాటితో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ రోడ్లు పూర్తయితే గ్రామంలోని అంతర్గత రహదారుల సమస్యలు తొలగి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పూసాల మల్లేష్,పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్,వార్డు సభ్యులు గాజుల ముని,జోగుల లక్ష్మి కొమురయ్య,కర్ణ నరేష్, ఏదుల్ల. అంజయ్య,రేషవేణి మహేష్,జిల్లాల కాంతా రాజు,మాజీ సర్పంచ్ నీలం నరసయ్య,కారోబార్ రవి, గ్రామ ప్రజలు,గొడుగు రవి, యువకులు మందపల్లి గంగరాజు ,శ్రీను,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**-.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా భూముల సర్వే**

**-.రైతులు రీ-సర్వే సమయంలో అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందించాలి**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-16 ప్రజా జ్యోతి;** భూ భారతి కింద చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ లో భూభారతి -- రీ-సర్వే అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పటికే అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. భూముల విస్తీర్ణంలో తేడాలు, ఇతర భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో చివరిసారిగా 1937లో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సమగ్ర రీ-సర్వే నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 190 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో 70 గ్రామాలను రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు , అం దులో సబ్బితం గ్రామం కూడా ఒకటని పేర్కొన్నారు. రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, అనంతరం ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు, వ్యవసాయ భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని వెల్లడిం చారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి ప్రజలకు 21 రోజుల గడువు ఇస్తామని,



అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వే ద్వారా 99 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్న సమయంలో ప్రజలు అందుబాటులో ఉంటూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తామని, ఏ భూములను సర్వే చేయనున్నారనే సమాచారాన్ని ముందుగానే అందిస్తామని, సంబంధిత రైతులు నిర్దేశిత సమయంలో తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు. రీ-సర్వే ద్వారా రూపొందించే భూ వివరాలు రాబోయే 60 నుంచి 70 సంవత్సరాల వరకు ఉపయోగపడేలా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భూధార్ కార్డుల జారీకి ఈ రీ-సర్వే కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సర్పంచ్ నూనె సరోజన, సర్వేయర్ లు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి..

## – ఏ ఎస్ఐ లు తిరుపతిరెడ్డి, సుధాకర్



**ముత్తారం జూలై ,16 (ప్రజా జ్యోతి)** ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించడంతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ముత్తారం మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సై రవికుమార్ నేతృత్వంలో పోలీసులు ఏ,ఎస్ఐ లు తిరుపతిరెడ్డి, సుధాకర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,లింకు లు,ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు,ఏటీఎం పిన్‌లు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే మోసపూరిత సందేశాలు,నకిలీ ఉద్యోగాలు,పెట్టుబడులు,ఆన్‌లైన్ లోన్ యాప్‌లు,డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాండవుల గుట్టపై ప్రత్యేక పూజలు..

## – గ్రామాభివృద్ధి, సమృద్ధి కోసం మొక్కులు



**ధర్మారం,జూలై 16(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం చామనపల్లి గ్రామ శివారులోని పాండవుల గుట్టపై కొలువై ఉన్న పంచ పాండవుల దేవాలయంలో గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సుభిక్షం నెలకొనాలని, ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని,సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని దేవుళ్లను వేడుకున్నారు. పాండవుల గుట్టపై ఉన్న పవిత్ర దొన (నీటి గుంట)కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని గ్రామస్థులు తెలిపారు. గతంలో తీవ్ర ఎండలు,కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఈ దొనలో నీరు ఎప్పుడూ ఎండిపోలేదని,పంచ పాండవుల మహిమతో ఈ పవిత్ర జలాశయం నిత్యం నీటితో కళకళలాడుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఆనవాయితీ ప్రకారం పర్వండపై వరద పాశం పోసి నాకే సంప్రదాయాన్ని భక్తులు నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు,వార్డు సభ్యులు తిగుళ్ల రవళి కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుందరగిరి చందు, మంతాన జలంధర్ రావు, పాలమాకుల లక్ష్మీ, ప్రేమలత,మందపెల్లి సారళ, దాసరి సుస్మా, మాసు లత, అనంతుల లక్ష్మీ,పాలోజీ స్వప్న,ఆవుల లస్మవ్వ, బెదుగం కాంతవ్వ,బైర స్వప్న,నర్సవ్వ,రాజయ్య, సొల్లు భారతి తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

## : జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 16 ప్రజా జ్యోతి;** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్‌లో గల ఒక ప్రముఖ కంపెనీలో ఖాళీగా ఉన్న విదేశీ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన 'తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు జరుగుతాయని, ప్రస్తుతం క్లీనర్స్, టైల్ మేసన్, ఆల్ రౌండర్ మేసన్, బ్లాక్/ప్లాస్టర్ మేసన్, స్టీల్ ఫిక్సర్, షట్టరింగ్ కార్పెంటర్, ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, పెయింటింగ్ కార్పెంటర్, మిగ్ (టీ×+) వెల్డర్, జనరల్ హెల్పర్ విభాగాల్లో మొత్తం 500 మంది అభ్యర్థుల అవసరం ఉందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైంతో పాటు వేతనం అందించబడుతుందని, వసతి, రవాణా, భోజన సౌకర్యం యజమాని ద్వారా కల్పించబడుతుందని, రోజుకు 9 గంటల పని, అదనంగా ఓవర్ టైం ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ట్రేడ్లలో అనుభవం కలిగి ఉండాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ 'వాక్-ఇన్ ఇంటర్వ్యూ' ద్వారా జరుగుతుందని, ఇంటర్వ్యూలు జూలై 21న హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న 'టామ్ కామ్ (టావీజావీ)' కార్యాలయంలో నిర్వహించబడుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, పాస్‌పోర్ట్, విద్యార్హత, అనుభవ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని, ?మరిన్ని వివరాలకు 8328602231, 9440050951, 9440051452 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 18వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 16 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ఈద్గా కాలనీలో శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్, నాయకులు చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆధ్వర్యంలో 18వ వార్డు అభివృద్ధికి రూ. 1.38 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలు ఇంటి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలిపాక సంపత్, వార్డు అధికారి సాయిచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ బొంగోని అనిల్, ఎలక్ట్రిషియన్లు అనాసి శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ విద్యుత్ షాక్‌తో గేదె మృతి..

## – రైతుకు రూ.80 వేల నష్టం



**ధర్మారం,జూలై 16(ప్రజాజ్యోతి న్యూస్):** విద్యుత్ షాక్‌కు గురై ఓ గేదె మృతి చెందిన ఘటన గురువారం ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు సామంతుల పోశాలుకు చెందిన గేదె ఊరిలోని రైస్‌మిల్లు సమీపంలో మేత మేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం,రైస్‌మిల్లు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన ఎర్త్ వైర్ ద్వారా విద్యుత్ సరఫరా కావడంతో గేదె ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 80 వేల వరకు ఉంటుందని రైతు సామంతుల పోశాలు ఆవేదన వ్యక్తం చేశారు. జీవనాధారంగా ఉన్న పాడి పశువును కోల్పోవడంతో తమ కుటుంబం తీవ్ర నష్టపోయిందని వాపోయారు. ఈ ఘటనపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదానికి గల కారణాలను విచారించి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య కోరారు.

# సూపర్ ఎల్-నినో పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..వాతావరణ నిపుణుల సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా పంటల వైవిధ్యీకరణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

...ప్రతి క్లస్టర్, రైతు వేదిక, గ్రామసభతో పాటు రైతు బృందాల స్థాయిలోనూ అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ



పెద్దపల్లి, జూలై-16 ప్రజా జ్యోతి;సూపర్ ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉంటూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వాతావరణ నిపుణుల సూచనల మేరకు జిల్లాలోని ప్రతి క్లస్టర్‌లో ఎల్-నినో ప్రతికూల ప్రభావాలు, పంటల వైవిధ్యీకరణపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెల 4వ తేదీ నుంచి నిర్వహించిన గ్రామసభల్లో రైతులకు సూపర్ ఎల్-నినో పరిస్థితులు, వాటి ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, వాతావరణానికి అనుగుణమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశాల్లో కూడా ఎల్-నినో పరిస్థితులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రైతు వేదికలో క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నేటి నుంచి చిన్న రైతు బృందాల స్థాయిలో కూడా పొలాల్లోనే ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, క్లస్టర్లలో ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కలెక్టర్ కోరారు.

## బతికుండగానే మృతురాలిగా చూపించి భూమిని వేరే వారి పేరుపైకి.

- తహసీల్దార్‌పై చర్యలు తీసుకువాలంటున్నా బాధితులు




పెద్దపల్లి ప్రతినిధి, జూలై 16 ప్రజా జ్యోతి: తాను బతికుండగానే మృతురాలిగా చూపించి తన భూమిని అక్రమంగా వేరే వ్యక్తి పేరుపై వారసత్వ పట్టా చేశారని పాలకుర్తి మండలానికి చెందిన ఓ గిరిజన మహిళ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు బామ్లా నాయక్ తండాకు చెందిన ఇస్లావత్ సుజాత కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని మీడియాతో మాట్లాడారు. బాధితురాలి కథనం ప్రకారం.. గతంలో ప్రభుత్వం తమ గ్రామంలోని 66 మంది గిరిజన కుటుంబాలకు సర్వే నంబర్ 111లో ఒక్కొక్కరికి 24 గుంటల చొప్పున భూమిని కేటాయించింది. అయితే ఇటీవల రైతు భరోసా నిధులు తన ఖాతాలో జమ కాకపోవడంతో విచారించగా, తన పేరుపై ఉన్న భూమి మరొకరి పేరుపై వారసత్వంగా పట్టా అయినట్లు తెలిసిందని తెలిపిందన్నారు. తాను జీవించి ఉండగానే నకిలీ మరణ ధృవీకరణ పత్రం సృష్టించి భూమిని ఇతరుల పేరుపైకి మార్చారని, ఈ వ్యవహారంలో పాలకుర్తి తహసీల్దార్‌కు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ అక్రమ పట్టా చేశారని ఆమె ఆరోపించింది. తన పేరుపై ఉన్న భూమిని తిరిగి తనకే నమోదు చేయాలని, అలాగే అక్రమ పట్టా చేసిన పాలకుర్తి మండల తహసీల్దార్‌పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇస్లావత్ సుజాత ప్రభుత్వాన్ని కోరింది.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

– రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి

– వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలి



పెద్దపల్లి ప్రతినిధి, జూలై - 16 ప్రజా జ్యోతి;ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా సాగు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ నిర్వహించిన అంచనాల ప్రకారం 207 గ్రామాలు మోస్తరు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని, అయితే తీవ్ర ప్రభావం లేదా స్వల్ప ప్రభావం ఉన్న గ్రామాలు ఏవీ లేవని కలెక్టర్ తెలిపారు. జూలై 15 నాటికి జిల్లాలో మొత్తం 91,136 ఎకరాల్లో పంటల సాగు అంచనా వేయగా, ఇందులో 10,510 ఎకరాలు వర్షాధార పంటలు, 80,626 ఎకరాలు సాగునీటి ఆధారిత పంటలు ఉన్నాయని తెలిపారు. ఇంకా 1,84,671 ఎకరాల్లో సాగు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూలై 16 నుంచి 31 వరకు జిల్లాలో 89,892 ఎకరాల్లో వివిధ పంటల సాగుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 84,500 ఎకరాల్లో వరి, 1,814 ఎకరాల్లో కందులు, 1,182 ఎకరాల్లో పెసలు, 186 ఎకరాల్లో మినుములు, 136 ఎకరాల్లో అలసందలు, 16 ఎకరాల్లో ఉలవలు, 8 ఎకరాల్లో ఆముదం, 925 ఎకరాల్లో మొక్కజొన్న, 3 ఎకరాల్లో పశుగ్రాస జొన్న, 471 ఎకరాల్లో కూరగాయలు, 651 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత సాగుకు అవసరమైన 17,259.03 క్వింటాళ్ల విత్తనాలకు గాను జిల్లాలో ఇప్పటికే 21,564.44 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు విత్తనాల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటల సాగుపై సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగు విధానాలను పాటిస్తూ సకాలంలో విత్తనాలు వేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

# కాళేశ్వరం పంపులు వెంటనే ప్రారంభించి చెరువులను నింపాలి

## -బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్ డిమాండ్




పెద్దపల్లి ప్రతినిధి, జూలై 16: ప్రజా జ్యోతి; ఉత్తర తెలంగాణలో సాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చుతోందని, ఎండిపోయిన చెరువులను నింపేందుకు ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో ఎల్లమ్మ చెరువు సహా అనేక చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో రైతులు నాట్లు వేయలేక అల్లాడుతున్నారని రాకేష్ కుమార్ పేర్కొన్నారు. డీ-83, డీ-86 కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో సాగునీటి సమస్య జఠిలమైందని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి జిల్లాలో 2.79 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, ఈసారి కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే పరిమితమైందని గణాంకాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కంటే బీఆర్ఎస్ నాయకులను విమర్శించడానికే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రెస్‌మీట్లతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. “రక్తాలతోనే పంటలు పండుతాయి అనుకుంటే, ఎవరి రక్తం వాడాలో ప్రజలే నిర్ణయిస్తారు” అంటూ రాకేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రెండేళ్లు గడిచినా కనీసం పనులు ప్రారంభించలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సవాల్‌ను ప్రభుత్వం స్వీకరించాలని, అవసరమైతే నిర్వహణ బాధ్యతలను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు పెద్దపల్లి సాగు పరిస్థితిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీధర్ బాబు తండ్రి పేరుతో ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిని నింపాలని కోరారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే ఉందని ఆయన వెల్లడించారు. తాగునీటి అవసరాలు, ఎన్టీపీసీ అవసరాలను దృష్టిలో ఉంచుకుంటే, సాగునీటికి తీవ్ర కొరత తప్పదని హెచ్చరించారు. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రభుత్వం అత్యవసరంగా చర్యలు చేపట్టి శ్రీపాద ఎల్లంపల్లిని నింపి, ఆ నీటిని చెరువులకు తరలించాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ శాఖ అధికారులు ఆరుతడి పంటలు వేయాలని సూచిస్తున్నారని, ఇది రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ఎద్దడికి నిదర్శనమని రాకేష్ కుమార్ అన్నారు. రాజకీయ విమర్శలు మానుకొని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర గల ప్రెస్ క్లబ్ లో జరిగిన టిఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ స్వామి , ఉప సర్పంచ్ మేకల కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, కంచి నాగరాజ్ , పాయిలి కిరణ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు తగ్గుముఖం..

**– వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి:**

**– వ్యవసాయ శాఖ హెచ్చరిక**

**ధర్మారం,జూలై16(ప్రజా జ్యోతి న్యూస్):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత దృష్ట్యా రైతులు వరి సాగులో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ సూచించింది. గత ఏడాది జూలైతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం సుమారు 1.5 మీటర్లు దిగజారిందని, జూలై చివరి నాటికి లేదా ఆగస్టు 15 నాటికి అది 2.5 మీటర్ల వరకు తగ్గే అవకాశం ఉందని భూగర్భ జలాల శాఖ అంచనా వేసినట్లు తెలిపింది. అలాగే భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనాల ప్రకారం ఆగస్టు నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో చెరువులు, కుంటల్లో ఇప్పటికీ 80 శాతం జలాశయాల్లో 50 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉండటంతో భూగర్భ జలాలు మరింత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతపై అధిక అంచనాలు పెట్టుకోకుండా, వరి సాగు విస్తీర్ణాన్ని




తగ్గించి తక్కువ కాల వ్యవధిలో పండే రకాలను మాత్రమే సాగు చేయాలని వ్యవసాయ శాఖ సూచించింది. అదేవిధంగా, రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని కోరింది. ముఖ్యంగా జూలై 30 తర్వాత లేదా ఆగస్టు 15 తర్వాత పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడి, అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. వ్యవసాయ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, శాస్త్రీయ సూచనలను పాటించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

## కట్టమైసమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ విజయరమణరావు



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 16 (ప్రజాజ్యోతి):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీ కట్టమైసమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్నూరుకాపు సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల సవరణ(సర్) ప్రక్రియ దాదాపు 50% పూర్తి



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 16(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక ఓటర్ల సవరణ( సర్) ప్రక్రియ దాదాపు 50% పూర్తైందని... రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా చూడాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ( ఈ ఆర్ ఓ) సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ అప్ లోడింగ్, నకిలీ ఓట్ల తొలగింపు తదితర విషయాల పై పార్టీల ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం, పారదర్శకమైన ఓటర్ జాబితా రూపకల్పన పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం "సర్" ప్రక్రియ గడువును ఆగస్టు 3 పొడగించిందని... నిర్దేశిత గడువు కంటే ముందుగానే ప్రక్రియ పూర్తయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చర్యలు తీస్కోవాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటి వరకు 1 లక్ష 70 వేలకు పైగా ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్ బూత్ వారిగా బిఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి... ఆన్ లైన్ ప్రక్రియ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. వివరాలను పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ ఓలకు అందించి... ఆన్ లైన్ అప్ లోడ్ ప్రక్రియ మరింత వేగవంతం అయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చర్యలు తీస్కోవాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను అందించేలా ఓటర్లను అవగాహన పరచాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందని వారు మీ బిఎల్ఓ ల వద్ద తప్పకుండ స్వీకరించాలని... వారి వద్ద ప్రస్తుతం అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. మరణించిన వారి ఓట్లను, నకిలీ ఓట్లను, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా నుండి తొలగించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జాబితాలో మార్పులు, చేర్పులపై నగర ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. సర్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా సాగేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. పొడగించిన గడువులోగా ప్రతి ఒక్కరు ఎన్యుమరేషన్ ఫారాలను అందించి... తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా గోరింటాకు వేడుకలు



**చొప్పదండి ,జూలై 16 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీత విద్యాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. భారతీయ సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేతులకు గోరింటాకు ను అలంకరించుకున్నారు .గోరింటాకు ప్రాముఖ్యత ఆషాఢ మాస విశిష్టత భారతీయ సంస్కృతిలో దాని స్థానం గురించి పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కూడా తెలుసుకొని ఆచరించాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సంస్కృతి పట్ల గౌరవాన్ని సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెన్షన్ పేరుతో మోసం..

**– వృద్ధురాలి రెండు తులాల బంగారు హారం అపహరణ..!**

**–బ్యాంకుకు తీసుకెళ్లి మాయ మాటలతో బంగారం తీసుకుని పరార్ అయిన గుర్తుతెలియని వ్యక్తి**

**కోరుట్ల, జూలై 16 ప్రజాజ్యోతి** పెన్షన్ ఇప్పిస్తానంటూ మాయ మాటలు చెప్పి ఓ 80 ఏళ్ల వృద్ధురాలి మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు హారాన్ని కాజేసిన ఘటన కోరుట్లలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ గ్రామానికి చెందిన అల్లె బకిట (80) గురువారం కోరుట్ల బస్టాండ్ వద్ద ఉండగా, గుర్తుతెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చి, నీకు రూ. 4,000 పెన్షన్ వస్తుందా? రాకపోతే నాతో బ్యాంకుకు రా.. ఇప్పిస్తాను అంటూ నమ్మించాడు. అనంతరం ఆమెను కోరుట్లలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి వస్తాను అని వెళ్లిన అనంతరం తిరిగి వచ్చి, ఒంటిపై బంగారు ఆభరణాలు ఉంటే పెన్షన్ మంజూరు చేయరు అని నమ్మించి, వృద్ధురాలి మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు హారాన్ని తీసుకున్నాడు. అప్లికేషన్ ఫారం తీసుకొస్తాను అంటూ అక్కడి నుంచి వెళ్లి పరారయ్యాడు. మోసపోయిన విషయం గుర్తించిన బాధితురాలు అల్లే బకిట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు.

**– ప్రజలకు పోలీసుల సూచనలు**

పెన్షన్, ప్రభుత్వ పథకాల పేరుతో అపరిచితులు చెప్పే మాటలను నమ్మవద్దని, ఎలాంటి పరిస్థితుల్లోనూ బంగారు ఆభరణాలు లేదా నగదును తెలియని వ్యక్తులకు అప్పగించవద్దని కోరుట్ల ఎస్సై చిరంజీవి సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు



ఎండపల్లి జులై 15 ప్రజా జ్యోతి వానాకాలం సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో రాబోయే రోజుల్లో కరువు ఏర్పడి ,రైతులు,ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలోని గ్రామ పెద్దలు రైతులు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఆ వరుణ దేవున్ని వేడుకుంటూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని రైతులు శ్రేయస్సు కోరుతూ,టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతలను వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు, పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ నాయకులకు సన్మానం



కథలాపూర్, జులై16(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కాయితి నాగరాజ్, జిల్లా కార్యదర్శిగా ధనుంజయ్ రెడ్డి నియమితులైన సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ, ఇద్దరు నాయకులు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. కథలాపూర్ మండలం నుంచి జిల్లా స్థాయి పదవులు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

### – కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, జులై 16(ప్రజా జ్యోతి ):- నగర ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు ఐడీఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. నగరపాలక సంస్థ ద్వారా నూతనంగా నిర్మాణం చేస్తున్న సమీకృత మార్కెట్ పనులతో పాటు మల్టిలెవల్ పార్కింగ్, బయో గ్యాస్ ప్లాంట్ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీకృత మార్కెట్, మల్టిలెవల్ పార్కింగ్ నిర్మాణ పనుల తాజా పరిస్థితి, పనులను నాణ్యత పై అధికారులను ఆరా తీశారు. పనుల వేగవంతం పై ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు స్థానికంగా ఏర్పాటు చేసి బయో గ్యాస్ ప్లాంట్ పనితీరు, గ్యాస్ ఉత్పత్తి, నిర్వాహణ పై ఏజెన్సీ కాంట్రాక్టర్ ను వివరణ కోరారు. బయోగ్యాస్ ప్లాంట్‌లో తడి చెత్తను వినియోగించి గ్యాస్ తయారు చేసే ప్రక్రియ, గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యం, తదితర సాంకేతిక విషయాలను ఏజెన్సీ ప్రతినిధులు కమీషనర్‌కు



కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగర ప్రజలకు సమీకృత మార్కెట్, మల్టిలెవల్ పార్కింగ్ సౌకర్యాన్ని త్వరగా అందుబాటులో తెచ్చేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. నిర్మాణం పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాటు చేస్తున్న బయో గ్యాస్ ప్లాంటు చివరి దశ పనులను పూర్తి చేసి... ప్లాంట్ నిర్వహణ, గ్యాస్ ఉత్పత్తి పనితీరు పై ట్రయల్ రన్ చేసి... పర్యవేక్షించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏసిపి వేణు, ఏఈ సతీష్, టీపిబివో లు సాయి చరణ్, నవీన్, సాయి కిరణ్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

### – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

చొప్పదండి, జులై 16 ( ప్రజా జ్యోతి): తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. చొప్పదండి మండలంలోని కొలిమి కుంట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కార్యకర్తల యొక్క అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. రాగంపేట, రేవెల్లి పెద్ద చెరువుకు ఎల్లంపల్లి పైపులైను ఏర్పాటు చేసి శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ,భీరం పల్లె ,రాగంపేట వద్ద చెడిపోయిన ఎల్లంపల్లి పైపులైనుకు గేటు వాల్ రిపేర్ చేయించి కోమటికుంటను నింపి దళితవాడకు, 1200 ఎకరాల ఆయకట్టుకు నిరందించాలని డిమాండ్ చేశారు. రాగంపేట, రేవెల్లె పెద్ద చెరువును రిపేర్ చేయించి ఆర్నకొండ మెరప చెరువుకు నీరు అందించాలన్నారు. మండలంలోని భూపాలపట్నం నుండి వెదురుగట్ట వెళ్లే దారిలో ఎస్సారెస్పీ బ్రిడ్జి కూలిపోయినందున, దానిని వెంటనే నిర్మించాలనీ, మండలంలోని చెడిపోయిన రోడ్లను వెంటనే రిపేర్ చేయించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా అర్హులైన వారికి ఇవ్వాలని సూచించారు. ఆర్నకొండ, చొప్పదండి పట్టణంలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన వారికి కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల



లక్ష్మీనారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల గట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, ఉప సర్పంచ్ సముద్రాల సాయికిరణ్, మాజీ ఎంపిటిసి సభ్యులు తోట కోటేష్, మాజీ సర్పంచ్ గుంట రవి ,గుడిపాక సురేష్,మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, ఉపాధ్యక్షులు సింగసాని కనకయ్య, కార్యదర్శి కాయిత సాయి , ఐద మారుతి, గుండె వెంకటేష్ , గాండ్ల సతీష్ ,ముద్దసాని వినయ్, మాచర్ల శశి, దొంతిసారపు సంపత్, తాటికొండ కుమార్, ఒరుగులతిరుపతి ,బద్దనపల్లి లచ్చయ్య , జక్కుల అంజయ్య,పంజాల నిరంజన్,మధుసూదన్ రెడ్డి, పాలోజి వెంకటరమణ ,తాళ్లపల్లి రవి ,చీకట్ల శ్రీకాంత్, రాపెల్లి శ్రీనివాస్, మడ్డి పరుశురాం, కస్తూరి మహేష్ ,పంబాల శ్రీనివాస్, గసిగంటి రవి ,మేకల రాములు, రాచకొండ ఉమేష్, మాజీ సర్పంచ్ తోట ప్రభాకర్ రెడ్డి, కంకణాల సాయి, వరుణ్ రెడ్డి ,చీకట్లఆకాష్, నెల్లి అనిల్, చుక్కల అనిల్, లక్ష్మీనారాయణ, సత్తు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత..!

### – 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

### – వాహనం సీజ్, యజమానిపై కేసు నమోదు

కోరుట్ల, జులై 16 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని ఎకిన్‌పూర్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, రుద్రంగి నుంచి నిజామాబాద్‌కు అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా తనిఖీల్లో గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ. 60 వేలగా అంచనా వేశారు. ఈ ఘటనలో బియ్యం, వాహనం యజమాని సుల్తాను సురేష్ (35), రుద్రంగి గ్రామంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై చిరంజీవి హెచ్చరించారు.

# తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..

**– సూపర్ ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలి**

**– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**కరీంనగర్ బ్యూరో, జూలై 16 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఆయన గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి తాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు అందేలా అన్ని ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరమైన నీటి మట్టాలను తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో అమృత్ (ూవీ–=ఖ) పథకం కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీబీజీఆర్ఏఎంజీ (ఎడీ+=ూవీ+) కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పడే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు, ఇతర నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నివారణకు స్థానిక సంస్థలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించిన సీఎస్, ప్రతి శుక్రవారం గ్రామాలు, పట్టణాల్లో డ్రైడే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. "నీటిని నిల్వ ఉంచవద్దు" అనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, దోమల నివారణ, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి విద్యార్థులకు అందించాల్సిన యూనిఫాంలలో కనీసం ఒక జతను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా పంపిణీ చేసేలా జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని, ఆయా పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి దత్తరామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, బిసిడిఓ అనిల్ ప్రకాష్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ డీఎస్ఓ నర్సింగరావు గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# నల్లగొండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న బండి సంజయ్



**కొడిమ్యాల, జూలై 16,(ప్రజాజ్యోతి):** మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక అని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిరణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు బండ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ: ఇద్దరి అరెస్ట్, రిమాండ్

**జగిత్యాల టౌన్, జూలై 16 (ప్రజా జ్యోతి):** జగిత్యాల పట్టణంలోని తులసి నగర్‌కు చెందిన సమీండ్ల రాజేష్, సమీన్ల గంగరాజు తమ తాత ఆస్తికి పార్టిషన్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి మున్సిపల్ అసెస్‌మెంట్ సర్టిఫికేట్‌పై కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేశారు. ఇందుకు విద్యానగర్‌కు చెందిన డాక్యుమెంట్ రైటర్ దిండిగల శ్రీనివాస్ సహకరించాడు. దీనిపై మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్. సదాకర్ దర్యాప్తు చేపట్టి, నిందితులు సమీండ్ల రాజేష్, దిండిగల శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకోగా వారు నేరాన్ని అంగీకరించారు. మరో నిందితుడు సామిండ్ల గంగరాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అరెస్ట్ చేసిన ఇద్దరినీ కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు. ప్రభుత్వ పత్రాలు, అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.